పట్ల ఎంతో ప్రేమతో, కరుణతో ఉదారంగా వ్యవహరిస్తాయి. ఇంకా 99 కారుణ్యాలను అల్లాహ్ (త)తీర్పు దినం కొరకు మిగిల్చి ఉంచాడు. ఆ 99 కారుణ్యాలను తన భక్తులపై అవతరింపజేస్తాడు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٣٦٦ - [ ٣ ] ( صحيح ) (٧٣١/٢)

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ عَنْ سَلْمَانَ نَحْوَهُ وَفِيْ آخِرِهِ قَالَ: "فَإِذَا كَانَ يَوْمَ الْقِيَامَةِ أَكْمَلَهَا بِهٰذِهِ الرَّحْمَةِ".

2366. (3) [2/731-దృఢం]

ముస్లిమ్ లోని మరొక ఉల్లేఖనలో, సల్మాన్ (ర) కథనం: తీర్పుదినం నాడు అల్లాహ్ (త) 99 కారుణ్యాలతో ఈ ప్రాపంచిక కారుణ్యాన్ని కలిపివేస్తాడు. ఇవన్నీ కలసి 100 పూర్తవుతాయి.[63]

٢٣٦٧ - [ ٤ ] ( متفق عليه ) (٧٣١/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَوْ يَعْلَمُ الْمُؤْمِنُ مَا عِنْدَ اللهِ مِنَ الْعُقُوْبَةِ مَا طَمِعَ بِجَنَّتِهِ أَحَدٌ وَلَوْ يَعْلَمُ الْكَافِرُ مَا عِنْدَ اللهِ مِنَ الرَّحْمَةِ مَا قَنِطَ مِنْ جَنَّتِهِ أَحَدٌ".

2367. (4) [2/731-ఏకీభవితం]

అబూ హురైరహ్ (రకథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''ఒకవేళ విశ్వాసి అల్లాహ్ (త) ఎంత కఠినంగా శిక్షిస్తాడో తెలిస్తే ఎవరూ స్వర్గాన్ని గురించి కాంక్షించరు. అదేవిధంగా అవిశ్వాసి అల్లాహ్ వద్ద ఎంత విశాల కారుణ్యం ఉందో తెలిస్తే స్వర్గం పట్ల నిరాశచెందడు.[64] (బు'ఖారీ, ముస్లిమ్)

٥- بَابُ رَحْمَةِ اللهِ

## 5. దైవకారుణ్య విశాలత

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٣٦٤ - [ ١ ] ( متفق عليه ) (٧٣١/٢)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَمَّا قَضَى اللهُ الْخَلْقَ كَتَبَ كِتَابًا فَهُوَعِنْدَهُ فَوْقَ عَرْشِهِ: إِنَّ رَحْمَتِيْ سَبَقَتْ غَضَبِيْ". وَفِيْ رِوَايَةٍ " غَلَبَتْ غَضَبِيْ".

2364. (1) [2/731-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ (త) సృష్టితాలను సృష్టించ నిశ్చయించాడు. ఆయన ఒక గ్రంథం వ్రాసాడు. ఆ గ్రంథం ఆయన వద్ద సింహాసనంపై ఉంది. ఆ గ్రంథంలో, "నా కారుణ్యం, నా ఆగ్రహాన్ని మించిపోతుంది," అని ఉంది.

మరో ఉల్లేఖనంలో ''నా కారుణ్యం, నా ఆగ్రహాన్ని అధిగమించింది," అని ఉంది.[62] (బు'ఖారీ, ముస్లిమ్)

٢٣٦٥ - [ ٢ ] ( متفق عليه ) (٧٣١/٢)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ لِلّٰهِ مِائَةَ رَحْمَةٍ أَنْزَلَ مِنْهَا رَحْمَةً وَّاحِدَةً بَيْنَ الْجِنِّ وَالْإِنْسِ وَالْبَهَائِمِ وَالْهَوَامِّ فَبِهَا يَتَعَاطَفُوْنَ وَبِهَا يَتَرَاحَمُوْنَ وَبِهَا تَعْطِفُ الْوَحْشُ عَلَى وَلَدِهَا وَأَخَّرَ اللهُ تِسْعًا وَتِسْعِيْنَ رَحْمَةً يَرْحَمُ بِهَا عِبَادَهُ يَوْمَ الْقِيَامَةِ".

2365. (3) [2/730-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ (త) వద్ద 100 కారుణ్యాలు ఉన్నాయి. వాటిలో ఒకదాన్ని ప్రపంచంలోనికి దించాడు. దాన్ని జిన్నులకు, మానవులకు, జంతువులకు, పశువులకు, పురుగులకు, క్రిమికీటకాలకు పంచి వేసాడు. ఈ కారుణ్యం ద్వారానే పరస్పరం కలుస్తారు, పరస్పరం ప్రేమించుకుంటారు, దయచూపు తారు, ఒకర్ని ఒకరు కరుణిస్తారు. ఇంకా ఈ కారుణ్యం ద్వారానే అడవి జంతువులు కూడా తమ సంతానం

62) వివరణ-2364: ఈ 'హదీసు' ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే అల్లాహ్ (త) కారణ్యం చాలా విశాలమైనది. ఆయన ఆగ్రహం కారుణ్యం కంటే తక్కువగా ఉంటుంది. అందువల్లే, "నా కారుణ్యం వస్తువులన్నిటికంటే విశాలమైనది."అని అన్నాడు.

63) వివరణ-2366: ఈ 'హదీసు' ద్వారా కూడా దైవకారుణ్య విశాలత అర్థం అవుతుంది.

64) వివరణ-2367: అల్లాహ్ (త) చాలా ఆగ్రహం గలవాడు, కఠినంగా శిక్షించేవాడు. అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత. అందువల్ల దైవశిక్షల పట్ల ఎల్లప్పుడూ భయ పడుతూ ఉండాలి. ఇంకా ఆయన కారుణ్యం పట్ల ఆశతో ఉండాలి. అందువల్లే, "విశ్వాసం భయం మరియు ఆశల మధ్య ఉంది," అని అంటారు. ఒకవేళ విశ్వాసి అల్లాహ్(త) వద్ద ఎటు వంటి శిక్ష ఉందో తెలిస్తే, తన పాపాల కారణంగా స్వర్గం పట్ల ఆశతో ఉండడు. అదేవిధంగా ఒకవేళ అల్లాహ్(త) వద్ద ఎంత విశాలంగా కారుణ్యం ఉందో తెలిస్తే స్వర్గం పట్ల నిరాశ చెందడు. ఈ 'హదీసు' ద్వారా అల్లాహ్ (త) అధిక కారుణ్యం, అల్లాహ్(త) అధిక శిక్ష గురించి

٢٣٦٨ - [ ٥ ] ( صحيح ) (٧٣١/٢)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْجَنَّةُ أَقْرَبُ إِلَى أَحَدِكُمْ مِنْ شِرَاكِ نَعْلِهِ وَالنَّارُ مِثْلُ ذٰلِكَ". رَوَاهُ الْبُخَارِيُّ.

2368. (5) [2/731-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "స్వర్గం మీ చెప్పు త్రాడుకంటే దగ్గరగా ఉంది. అదేవిధంగా నరకం కూడా మీకు చాలా దగ్గరగా ఉంది.[65] (బు'ఖారీ)

٢٣٦٩ - [ ٦ ] ( متفق عليه ) (٧٣٢/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "قَالَ رَجُلٌ لَمْ يَعْمَلْ خَيْرًا قَطُّ لِأَهْلِهِ.

وَفِيْ رِوَايَةٍ أَسْرَفَ رَجُلٌ عَلَى نَفْسِهِ فَلَمَّا حَضَرَهُ الْمَوْتُ أَوْصَى بَنِيْهِ إِذَا مَاتَ فَحَرِّقُوْهُ ثُمَّ اذْرُوْا نِصْفَهُ فِيْ الْبِرِّ وَنِصْفَهُ فِيْ الْبَحْرِ فَوَ اللهِ لَئِنْ قَدَرَاللهُ عَلَيْهِ لَيُعَذِّبَنَّهُ عَذَابًا لَا يُعَذِّبُهُ أَحَدًا مِّنَ الْعَالَمِيْنَ فَلَمَّا مَاتَ فَعَلُوْا مَا أَمَرَ هُمْ. فَأَمَرَ اللهُ الْبَحْرَ فَجَمَعَ مَا فِيْهِ وَأَمَرَ الْبَرَّ فَجَمَعَ مَا فِيْهِ ثُمَّ قَالَ لَهُ: لَمَ فَعَلْتَ هٰذَا؟ قَالَ: مِنْ خَشْيَتِكَ يَا رَبِّ وَأَنْتَ أَعْلَمُ فَغَفَرَ لَهُ".

2369. (6) [2/732-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ప్రాచీన కాలంలో ఒక వ్యక్తి ఉండేవాడు. అతడు ఎటువంటి సత్కార్యం చేయలేదు. తనకు తాను అన్యాయం చేసుకున్నాడు. అతడు మరణించినప్పుడు తన కుమారులను, 'నేను చనిపోయిన తర్వాత నన్ను కాల్చి బూడిదచేసి, కొంత బూడిదను అడవులలో మరికొంత బూడిదను నదులలో, సముద్రంలో పారవేయాలి, అల్లాహ్ సాక్షి! ఒకవేళ అల్లాహ్(త) కు ఆశక్తి ఉంటే సృష్టితాల్లో ఎవ్వరినీ శిక్షించనివిధంగా నన్ను శిక్షిస్తాడు,' అని హితబోధ చేసాడు. అతడు చని పోయిన తర్వాత అతని కొడుకులు అతను చెప్పినట్లే చేసారు. అల్లాహ్(త) నదులకు సముద్రాలకు అతని బూడిదను ఒకచోట చేర్చమని ఆదేశించాడు. నేలను, అడవులను వాటిలో ఉన్న బూడిదను ఒకచోట చేర్చమని ఆదేశించాడు. అల్లాహ్ (త) ఆదేశంపై ఇవన్నీ అతని బూడిదను ఒకచోట చేర్చాయి. అల్లాహ్ (త) ఆ బూడిద నుండి మానవుణ్ణి సృష్టించి, 'నువ్వు అలా ఎందుకుచేసావు,' అని ప్రశ్నించాడు. ఆ వ్యక్తి, 'ఓ నా ప్రభూ! నీ భయం వల్ల అలా చేసాను, వాస్తవం నీకు తెలుసు,' అని అన్నాడు. అప్పుడు అల్లాహ్ (త) అతన్ని క్షమించివేసాడు.[66] (బు'ఖారీ, ముస్లిమ్)

٢٣٧٠ - [ ٧ ] ( متفق عليه ) (٧٣٢/٢)

وَعَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ قَالَ: قَدِمَ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم سَبْيٌ فَإِذَا امْرَأَةٌ مِّنَ السَّبْيِ قَدْ تَحَلَّبَ ثَدْيُهَا تَسْعَى إِذَا وَجَدَتْ صَبِيًا فِيْ السَّبِيِّ أَخَذَتْهُ فَأَلْصَقَتْهُ بِبَطْنِهَا وَأَرْضَعَتْهُ. فَقَالَ لَنَا النَّبِيِّ صلى الله عليه وسلم: "أَتُرَوْنَ هٰذِهِ طَارِحَةً وَّلَدَهَا فِيْ النَّارِ؟" فَقُلْنَا: لَا وَهِيَ تَقْدِرُ عَلَى أَنْ لَّا تَطْرَحُهُ فَقَالَ: "اللهُ أَرْحَمُ بِعِبَادِهِ مِنْ هٰذِهِ بِوَلَدِهَا".

2370. (7) [2/732-ఏకీభవితం]

'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు కొంత మంది ఖైదీలు వచ్చారు. వారిలో ఒక స్త్రీ కూడా ఉంది. ఆమె పిల్లల తల్లి. ఆమె బిడ్డ ఆమె వెంటలేడు. ఈ కారణంగా రొమ్ముల ద్వారా పాలు ప్రవహిస్తున్నాయి. ఆమె తన బిడ్డ కోసం అటూ ఇటూ వెదుకుతుంది. ఖైదీల్లో ఒక బిడ్డను చూచి వెళ్ళి వెంటనే ఒడిలోకి ఎత్తుకుంది. ఆప్యాయంగా ప్రేమతో తన పాలు పట్టసాగింది. ఇది చూచి ప్రవక్త (స) మాతో, 'మీ దృష్టిలో ఈ స్త్రీ తన బిడ్డను మంటల్లోకి విసురుతుందా?' అని అడిగారు. 'లేదు, ఆమె శక్తి ఉన్నా వెయ్యలేదు' అని అన్నాము. అప్పుడు ప్రవక్త (స) అల్లాహ్ (త) తన దాసులపై ఈ స్త్రీ తన బిడ్డపై చూపే కరుణకంటే అధికంగా కరుణచూపేవాడు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٣٧١ - [ ٨ ] ( متفق عليه ) (٧٣٢/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَنْ يُنْجِيَ أَحَدًا مِّنْكُمْ عَمَلُهُ". قَالُوْا: وَلَا أَنْتَ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ:

---

తెలుపటమే అసలు ఉద్దేశ్యం. అందువల్ల విశ్వాసి గర్వపడకూడదు. అవిశ్వాసి నిరాశ చెందకూడదు.

65) వివరణ-2368: అంటే ఈ రెండూ మంచి చెడుల ప్రకారం దగ్గరగా ఉన్నాయి. ఒకవేళ మంచి పనిచేస్తే స్వర్గం చాలా దగ్గరగా ఉంటుంది. ఒకవేళ చెడు చేస్తే నరకం చాలా దగ్గరగా ఉంటుంది.

66) వివరణ-2369: ఈ వ్యక్తి విశ్వాసి కాని పాపాత్ముడు. తాను చేసిన పాపాలకారణంగా భయపడి ఇలా చేసాడు. ఒకవిధంగా చూస్తే తన పాపాలకు ప్రాయశ్చిత్తం కూడా చేసుకున్నాడనిపిస్తుంది. అల్లాహ్ (త) అతని విచారించడం, భయపడటం వల్ల అతన్ని క్షమించి వేసాడు. దీని ద్వారా కూడా దైవకారుణ్య విశాలత అర్థం అవుతుంది.

"وَلَا أَنَا إِلَّا أَنْ يَّتَغَمَّدَنِيَ اللهُ مِنْهُ بِرَحْمَتِهِ فَسَدِّدُوْا وَقَارِبُوْا وَاغْدُوْا وَرُوْحُوْا وَشَيْءٌ مِّنَ الدُّلْجَةِ وَالْقَصْدَ الْقَصْدَ تَبْلُغُوْا".

2371. (8) [2/732-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "దైవకారుణ్యం లేకుండా మీలోని ఎవరి ఆచరణ ఎంత మాత్రం విముక్తి ప్రసాదించలేదు." అప్పుడు ప్రజలు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! మీ ఆచరణ కూడా విముక్తి ప్రసాదించ లేదా?" అని ప్రశ్నించారు. ప్రవక్త (స) 'అవును,' కాని అల్లాహ్ (త) కారుణ్యం నన్ను కప్పివేస్తేనే తప్ప. కనుక మీరు రుజు మార్గంపై నడవండి. మధ్యేమార్గాన్ని అవలంబించండి. దానికి దగ్గరగా ఉండండి. ఉదయం సాయంత్రం రాత్రి కొంత భాగంలో ఆరాధన చేసుకోండి. ప్రతి పనిలో మధ్యేమార్గాన్ని అవలంబించండి. దాన్ని తప్పనిసరి చేసుకోండి. మీరు మీ గమ్యాన్ని చేరుకుంటారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٣٧٢ - [ ٩ ] ( صحيح ) (٧٣٢/٢)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يُدْخِلُ أَحَدًا مِنْكُمْ عَمَلُهُ الْجَنَّةَ وَلَا يُجِيْرُهُ مِنَ النَّارِ وَلَا أَنَا إِلَّا بِرَحْمَةِ اللهِ". رَوَاهُ مُسْلِمٌ.

2372. (9) [2/732-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరి ఆచరణా తనను స్వర్గంలో ప్రవేశింపజేయలేదు, నరకం నుండి రక్షించనూ లేదు. నన్ను కూడా రక్షించ లేదు, దైవకారుణ్యం వల్ల తప్ప." [67](ముస్లిమ్)

٢٣٧٣ - [ ١٠ ] ( صحيح ) (٧٣٢/٢)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا أَسْلَمَ الْعَبْدُ فَحَسُنَ إِسْلَامُهُ يُكَفِّرُ اللهُ عَنْهُ كُلَّ سَيِّئَةٍ كَانَ زَلَّفَهَا وَكَانَ بَعْدُ الْقِصَاصُ: الْحَسَنَةُ بِعَشْرِ أَمْثَالِهَا إِلَى سَبْعِ مِائَةِ ضِعْفٍ إِلَى أَضْعَافٍ كَثِيْرَةٍ وَالسَّيِّئَةُ بِمِثْلِهَا إِلَّا أَنْ يَّتَجَاوَزَ اللهُ عَنْهَا". رَوَاهُ الْبُخَارِيُّ.

2373. (10) [2/732-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "దాసుల్లో ఎవరైనా ఇస్లామ్ స్వీకరిస్తే, అతడు పూర్తిగా ఇస్లామ్‌ను ఆచరిస్తే. అన్ని విధాలా దైవానికి విధేయుడుగా ఉన్నట్లయితే, ఇస్లామ్ స్వీకరించడానికి ముందు అతడు చేసిన పాపాలను అల్లాహ్ (త) క్షమించి వేస్తాడు. ఇస్లామ్ స్వీకరించిన తర్వాత చేసిన ఆచరణకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. అంటే ఒక పుణ్యానికి 10 పుణ్యాల నుండి 700 పుణ్యాల వరకు లేదా అంతకంటే అధికంగా లభిస్తాయి. పాపం చేస్తే దానికి సమానంగా పాపం లిఖించడం జరుగు తుంది. అంటే ఒక పాపం చేస్తే ఒక పాపమే లిఖించ బడుతుంది. అయితే దీన్ని కూడా అల్లాహ్ (త) క్షమించవచ్చు. [68] (బు'ఖారీ)

٢٣٧٤ - [ ١١ ] ( متفق عليه ) (٧٣٣/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ كَتَبَ الْحَسَنَاتِ وَالسَّيِّئَاتِ: فَمَنْ هَمَّ بِحَسَنَةٍ فَلَمْ يَعْمَلْهَا كَتَبَهَا اللهُ لَهُ عِنْدَهُ حَسَنَةً كَامِلَةً فَإِنْ هَمَّ بِعَمِلَهَا كَتَبَهَا اللهُ لَهُ عِنْدَهُ عَشْرَ حَسَنَاتٍ إِلَى سَبْعِمِائَةِ ضِعْفٍ إِلَى أَضْعَافٍ كَثِيْرَةٍ وَمَنْ هَمَّ بِسَيِّئَةٍ فَلَمْ يَعْمَلْهَا كَتَبَهَا اللهُ عِنْدَهُ حَسَنَةً كَامِلَةً فَإِنْ هُوَ هَمَّ بها فَعَمِلَهَا كَتَبَهَا اللهُ لَهُ سَيِّئَةً وَّاحِدَةً".

2374. (11) [2/733-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "అల్లాహ్ (త) పుణ్యాలను వ్రాస్తాడు, పాపాలనూ వ్రాస్తాడు. ఎవరైనా సత్కార్యం చేద్దామని నిశ్చయించుకొని ఇంకా చేయ నప్పటికీ అల్లాహ్ (త) ఒక పూర్తి పుణ్యాన్ని వ్రాస్తాడు. ఒకవేళ అతడు నిశ్చయించుకొని ఆ సత్కార్యం పూర్తి చేస్తే 10 పుణ్యాలు వ్రాస్తాడు. అంతకంటే అధికంచేసి 700 రెట్లవరకు ఇంకా అంతకంటే అధికంగా వ్రాస్తాడు. ఒకవేళ ఎవరైనా పాపకార్యం నిశ్చయించు ని, పాపం చేయకపోతే ఒక సత్కార్య పుణ్యం రాస్తాడు. ఒకవేళ పాపకార్యం ఉద్దేశించి పాపం చేస్తే ఒక పాపానికి తగిన ఒక పాపం మాత్రమే వ్రాస్తాడు. (బు'ఖారీ, ముస్లిమ్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٣٧٥ - [ ١٢ ] ? (٧٣٣/٢)

عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ مَثَلَ الَّذِيْ يَعْمَلُ السَّيِّئَةَ ثُمَّ يَعْمَلُ الْحَسَنَاتِ كَمَثَلِ رَجُلٍ كَانَتْ عَلَيْهِ دِرْعٌ ضَيِّقَةٌ قَدْ خَنَقَتْهُ ثُمَّ عَمِلَ حَسَنَةً فَانْفَكَّتْ حَلْقَةٌ ثُمَّ عَمِلَ

67) వివరణ-2372: అంటే తాను చేస్తున్న ఆచరణపై గర్వంగా ప్రవర్తించరాదు. దైవకారుణ్యం లేకుండా ఎవరూ స్వర్గంలో ప్రవేశించలేరు.

68) వివరణ-2373: ఇదంతా అల్లాహ్(త) దయా కారుణ్యాలే. సత్కార్యాల పుణ్యం పెంచుతూ ఉంటాడు. అయితే పాపంలో ఏమాత్రం అధికం చేయడు. పైగా తాను తలచుకుంటే దాన్ని కూడా క్షమించివేస్తాడు.

أُخْرَى فَانْفَكَّتْ أُخْرَى حَتَّى تَخْرُجَ إِلَى الْأَرْضِ". رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

2375. (12) [2/733-?]

'ఉఖ్‌బహ్ బిన్ 'ఆమిర్ కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ఒక వ్యక్తి పాపాలు చేస్తూ ఉంటాడు. ఆ తరువాత పుణ్యాలు చేయనారంభిస్తాడు. అతని ఉదాహరణ ఒక వ్యక్తి శరీరంపై చాలా బిగుతుగా ఉన్న ఒక కవచం ఉంది. దాని వలయాలు అతని శరీరాన్ని నొక్కి ఉంచాయి. అతడు పుణ్యం చేయనారంభిస్తాడు. దానివల్ల అతని ఒక వలయం తెరుచు కుంటుంది. ఆ తరువాత రెండవ వలయం తెరచు కుంటుంది. అదే విధంగా ఎన్ని వలయాలు ఉన్నాయో అన్నీ విడి పోతాయి. చివరికి ఆ కవచం వొదులుగా అయి నేలపై పడిపోతుంది.[69] (షరహ్‌సున్నహ్)

٢٣٧٦ - [ ١٣ ] ( لم تتم دراسته ) (٧٣٣/٢)

وَعَنْ أَبِيْ الدَّرْدَاءِ: أَنَّهُ سَمِعَ النَّبِيَّ صلى الله عليه وسلم يَقُصُّ عَلَى الْمِنْبَرِ وَهُوَ يَقُوْلُ: (وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهِ جَنَّتَانِ، ٥٥: ٤٦). قُلْتُ: وَإِنْ زَنَى وَإِنْ سَرَقَ يا رَسُوْلَ اللهِ؟ فَقَالَ الثَّانِيَةَ: (وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهِ جَنَّتَانِ). فَقُلْتُ الثَّانِيَةَ: وَإِنْ زَنَى وَسَرَقَ يَا رَسُوْلَ اللهِ؟ فَقَالَ الثَّالِثَةَ: (وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهِ جَنَّتَانِ). فَقُلْتُ الثَّالِثَةُ: وَإِنْ زَنَى وَسَرَقَ يَا رَسُوْلَ اللهِ قَالَ: "وَإِنْ رَغِمَ أَنْفُ أَبِيْ الدَّرْدَاءِ". رَوَاهُ أَحْمَدُ.

2376. (13) [2/733-అపరిశోధితం]

అబూ దర్‌దా (ర) కథనం: నేను, ప్రవక్త (స)ను మెంబర్‌పై హితబోధ చేస్తూ ఈ వాక్యాన్ని పఠిస్తూ ఉండగా విన్నాను. "ఎవరు తన ప్రభువు సమక్షంలో నిలబడ్డానికి భయపడతారో వారికి రెండు స్వర్గాలు లభిస్తాయి."(అర్ రహ్మాన్, **55:46**) నేనిలా అన్నాను, "ఓ అల్లాహ్ ప్రవక్తా! అతడు వ్యభిచారం చేసినా, దొంగతనం చేసినానా?" ప్రవక్త (స) రెండవసారి "ఎవరు తన ప్రభువు సమక్షంలో నిలబడ్డానికి భయపడతారో వారికి రెండు స్వర్గాలు లభిస్తాయి." అని పఠించారు. మళ్ళీ నేను "అతడు వ్యభిచారం చేసినా, దొంగతనం చేసినానా?" అని అన్నాను. మూడవసారి, "ఎవరు తన ప్రభువు సమక్షంలో నిలబడ్డానికి భయపడతారో వారికి రెండు స్వర్గాలు లభిస్తాయి." అని పఠించారు. మళ్ళీ నేను మూడవసారి ఓ అల్లాహ్ ప్రవక్తా! అతడు వ్యభిచారం చేసినా," దొంగతనం చేసినాసరేనా? అన్నాను. అప్పుడు ప్రవక్త (స) 'అబూ దర్దా నీదుంప తెగ,' అని అన్నారు.[70] (అ'హ్మద్)

٢٣٧٧ - [ ١٤ ] ( لم تتم دراسته ) (٧٣٤/٢)

وَعَنْ عَامِرٍ الرَّامِ قَالَ: بَيْنَا نَحْنُ عِنْدَهُ يَعْنِيْ عِنْدَ النَّبِيِّ صلى الله عليه وسلم. إِذْ أَقْبَلَ رَجُلٌ عَلَيْهِ كِسَاءٌ وَفِيْ يَدِهِ شَيْءٌ قَدْ الْتَفَّ عَلَيْهِ. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ مَرَرْتُ بِغَيْضَةِ شَجَرٍ فَسَمِعْتُ فِيْهَا أَصْوَاتَ فِرَاخِ طَائِرٍ. فَأَخَذْتُهُنَّ فَوَضَعْتُهُنَّ فِيْ كِسَائِيْ فَجَاءَتْ أُمُّهُنَّ فَاسْتَدَارَتْ عَلَى رَأْسِيْ فَكَشَفْتُ لَهَا عَنْهُنَّ فَوَقَعَتْ عَلَيْهِنَّ فَلَفَفْتُهُنَّ بِكِسَائِيْ فَهُنَّ أَوْلَاءِ مَعِيَ قَالَ: "ضَعْهُنَّ" فَوَضَعْتُهُنَّ وَأَبَتْ أُمُّهُنَّ إِلَّا لَزُوْمَهُنَّ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَتَعْجَبُوْنَ لِرَحْمِ أُمِّ الْافَرَاخِ فِرَاخَهَا؟ فَوَ الَّذِيْ بَعَثَنِيْ بِالْحَقِّ لَلّٰهُ أَرْحَمُ بِعِبَادِهِ مِنْ أُمِّ الْاَفْرَاخِ بِفِرَاخِهَا. ارْجِعْ بِهِنَّ حَتَّى تَضَعَهُنَّ مِنْ حَيْثُ أَخَذْتَهُنَّ وَأُمُّهُنَّ مَعَهُنَّ". فَرَجَعَ بِهِنَّ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2377. (14) [2/734-అపరిశోధితం]

'ఆమిర్ రామి (ర) కథనం: మేము ప్రవక్త (స) వద్ద కూర్చొని ఉన్నాము. కంబళి కప్పుకొని ఉన్న ఒక వ్యక్తి వచ్చాడు. అతని చేతిలో ఏదో ఉంది. దాన్ని అతడు కంబళిలో దాచి ఉంచాడు. ఆ వ్యక్తి ఇలా అన్నాడు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను అనేక చెట్లు ఉన్న ప్రదేశం నుండి వచ్చాను. అక్కడ పక్షి పిల్లల శబ్దాలు విన్నాను. నేను వాటిని పట్టుకొని నా కంబళి లోనికి తీసుకున్నాను. వాటి తల్లి వచ్చింది. నా తలపై తిరగసాగింది. నేను దాని పిల్లల్ని దాని ముందు పెట్టాను. ఆ పక్షి వాటి ముందు పడిపోయింది. నేను వాటిని వాటి తల్లితో పాటు కంబళిలో కప్పుకున్నాను. ఇప్పుడు అవన్నీ నా వద్ద ఉన్నాయి. అప్పుడు ప్రవక్త (స) "వాటన్నిటినీ విప్పి నేలపై పెట్టమని' అన్నారు. ఆ వ్యక్తి తీసి పెట్టాడు. ఆ పక్షి తనపిల్లలనుకప్పుకుంది. ఆపక్షి అక్కడి నుండి ఎగరలేదు. అది చూచి ప్రవక్త (స), 'నీవు ఆ తల్లి పక్షి

69) వివరణ-2375: అంటే పాపం చేస్తే అది బిగుతుగా అయిపోతుంది. పుణ్యం చేస్తే అది వొదులుగా అయిపోతుంది. దాని వల్ల రొమ్ము భాగం తెరచుకుంటుంది.

70) వివరణ-2376: అంటే మీకిది ఇష్టం లేకపోయినా అల్లాహ్ ఆదేశం ఇలాగే ఉంది. ఒకవేళ అతడు విశ్వాసి, ఏకదైవా రాధకుడైతే స్వర్గ ప్రవేశానికి అర్హుడు.

ప్రేమపై ఆశ్చర్య పోతున్నావా? తల్లి పక్షి తన పిల్లల ప్రేమవల్ల ఎలా కప్పుకొని ఉందో చూడు. సత్యం ఇచ్చి నన్ను పంపిన అల్లాహ్ (త) సాక్షి! ఆయన (త) తన విశ్వాసదాసుల పట్ల ఇంతకంటే అధిక కారుణ్యంతో వ్యవహరిస్తాడు,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) ఆ వ్యక్తితో, 'ఎక్కడి నుండి తెచ్చావో అక్కడే పెట్టి రా,' అని అన్నారు. ఆ వ్యక్తి తిరిగి తీసుకు వెళ్ళాడు. (అబూ దావూద్)

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٢٣٧٨ - [ ١٥ ] ( لم تتم دراسته ) (٧٣٤/٢)

عَنْ عَبْدِ اللهِ بْنِ عُمَرَ قَالَ: كُنَّا مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ بَعْضِ غَزَوَاتِهِ فَمَرَّ بِقَوْمٍ فَقَالَ: "مَنِ الْقَوْمُ؟" قَالُوْا: نَحْنُ الْمُسْلِمُوْنَ وَامْرَأَةٌ تَحْضِبُ بِقِدْرِهَا وَمَعَهَا ابْنٌ لَهَا فَإِذَا ارْتَفَعَ وَهَجٌ تَنَحَّتْ بِهِ. فَأَتَتِ النَّبِيَّ صلى الله عليه وسلم. فَقَالَ: أَنْتَ رَسُوْلُ اللهِ؟ قَالَ: "نَعَمْ". قَالَتْ: بِأَبِيْ أَنْتَ وَأُمِّيْ أَلَيْسَ اللهُ أَرْحَمَ الرَّاحِمِيْنَ؟ قَالَ:"بَلَى" .قَالَتْ: أَلَيْسَ اللهُ أَرْحَمَ بِعِبَادِهِ مِنَ الْأُمِّ عَلَى وَلِدِهَا؟ قَالَ: "بَلَى" . قَالَتْ: إِنَّ الْأُمَّ لَا تُلْقِيْ وَلَدَهَا فِيْ النَّارِ .فَأَكَبَّ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَبْكِيْ. ثُمَّ رَفَعَ رَأْسَهُ إِلَيْهَا فَقَالَ: "إِنَّ اللهَ لَا يُعَذِّبُ مِنْ عِبَادِهِ إِلَّا الْمَارِدَ الْمُتَمَرِّدَ الَّذِيْ يَتَمَرَّدُ عَلَى اللهِ وَأَبَى أَنْ يَقُوْلَ: لَا إِلَهَ إِلَّا اللهُ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

2378. (15) [2/734-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) వెంట మేము ఒక పోరాటంలో ఉన్నాము. ప్రవక్త (స) ఒక బృందం ప్రక్క నుండి వెళుతూ వారిని, 'మీరెవరు,' అని అడిగారు. వారు మేము, 'ముస్లిములమని' అన్నారు. వారిలో ఒక స్త్రీ కూడా ఉంది. ఆమె వండుతూ ఉంది. కుండ క్రింద మండు తున్న అగ్గి ఉంది. ఆమె దగ్గర ఆమె బిడ్డ కూడా ఉన్నాడు. మంటలు అధికం అయినపుడు ఆ స్త్రీ తన బిడ్డను దూరం చేసేది. ఆ స్త్రీ ప్రవక్త (స) వద్దకు వచ్చింది. 'మీరు అల్లాహ్ ప్రవక్తనా?' అని అడిగింది. దానికి ప్రవక్త (స), 'అవును నేను అల్లాహ్ ప్రవక్తను,' అని అన్నారు. ఆ స్త్రీ, 'నా తల్లి దండ్రుల్ని మీపై త్యాగం అవుగాక! అల్లాహ్(త) అందరి కంటే గొప్ప కరుణామయుడు కదా?' అని అన్నది. ప్రవక్త (స), 'అవును' అన్నారు. ఆ స్త్రీ, 'అల్లాహ్ (త) తన దాసులపై ఒక తల్లికి, తన బిడ్డపై ఉన్న ప్రేమకంటే అధిక కారుణ్యంతో వ్యవహరించడా?' అని విన్నవించుకుంది. ప్రవక్త (స), 'అవును,' అని అన్నారు. ఆ స్త్రీ, 'తల్లి తన బిడ్డను అగ్గిలో వేయదు, మరి అల్లాహ్(త) తన దాసుల్ని నరకంలో ఎందుకు వేస్తాడు.' ఇది విని ప్రవక్త (స) తలదించుకున్నారు. ఏడ్వసాగారు. ఆ తరువాత తల ఎత్తి, 'అల్లాహ్ (త) తన దాసుల్ని శిక్షించడు కాని అహం కారంగా తలబిరుసుతనంగా ప్రవర్తించే, అల్లాహ్(త) పట్ల తలబిరుసుతనంగా వ్యవహరించే వాడిని, "*లా ఇలాహ ఇల్లల్లాహ్*ను'' తిరస్కరించే వాడినే వేస్తాడు,' అని అన్నారు. (ఇబ్నె మాజహ్)

٢٣٧٩ - [ ١٦ ] ( لم تتم دراسته ) (٧٣٥/٢)

وَعَنْ ثَوْبَانَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "إِنَّ الْعَبْدَ لَيَلْتَمِسُ مَرْضَاةَ اللهِ فَلَا يَزَالُ بِذَلِكَ فَيَقُوْلُ اللهُ عَزَّوَجَلَّ لِجِبْرِيْلَ: إِنَّ فُلَانًاعَبْدِيْ يَلْتَمِسُ أَنْ يُرْضِيَنِيْ. أَلَا وَإِنَّ رَحْمَتِيْ عَلَيْهِ. فَيَقُوْلُ جِبْرِيْلَ: رَحْمَةُ اللهِ عَلَى فُلَانٍ وَيَقُوْلُهَا حَمَلَةُ الْعَرْشِ وَيَقُوْلُهَا مَنْ حَوْلَهُمْ حَتَّى يَقُوْلَهَا أَهْلُ السَّمَاوَاتِ السَّبْعِ ثُمَّ تَهْبِطُ لَهُ إِلَى الْأَرْضِ". رَوَاهُ أَحْمَدُ.

2379. (16) [2/735-అపరిశోధితం]

సౌ'బాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, దాసుడు దైవ సంతృప్తిని వెదుకుతూ ఉంటాడు. ఎల్లప్పుడూ ఈ ప్రయత్నం లోనే ఉంటాడు. అల్లాహ్ (త) జిబ్రీల్‌తో ఇలా అంటాడు, "నా ఫలానా దాసుడు నా సంతృప్తిని వెదుకుతున్నాడు. మీరంతా వినండి, నా కారుణ్యం అతనిపై ఉంది." ఆ తర్వాత జిబ్రీల్, "అల్లాహ్ (త) కారుణ్యం ఫలానా దాసునిపై అవత రించుగాక!" అని అంటారు. ఇది విని అల్లాహ్(త) సింహా సనం మోస్తున్న దైవదూతలు, వారికి దగ్గరగా ఉన్న దైవ దూతలు చివరికి సప్తాకాశాల దైవదూతలు, 'ఈ దాసునిపై అల్లాహ్(త) కారుణ్యం కురియుగాక,' అని అంటారు. ఆ తరువాత ఆ కారుణ్యం భూమిపై దించబడుతుంది. భూవాసులు కూడా అతన్ని ప్రేమిస్తారు.[71] (అ'హ్మద్)

٢٣٨٠ - [ ١٧ ] ( لم تتم دراسته ) (٧٣٥/٢)

وَعَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ قَوْلِ اللهِ عَزَّ وَجَلَّ: (فَمِنْهُمْ ظَالِمٌ لِنَفْسِهِ وَمِنْهُمْ مُقْتَصِدٌ وَّمِنْهُمْ سَابِقٌ

---

71) వివరణ-2379: అంటే సత్కార్యం చేసి దేవుని సంతృప్తి కోరే దాసుడు, అల్లాహ్(త)కు ప్రీతిపాత్రుడైపోతాడు. అల్లాహ్(త) అతన్ని ప్రేమిస్తాడు. భూమ్యాకాశాల్లో ఉన్న దైవదూత లందరూ అతన్ని ప్రేమిస్తారు ఉభయలోకాల్లో ఖ్యాతి పొందుతాడు.

بِالْخَيْرَاتِ، ٣٥: ٣٢ ) قَالَ : كُلُّهُمْ فِيْ الْجَنَّةِ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ كِتَابِ الْبَعْثِ وَالنُّشُوْرِ.

2380. (17) [2/735-అపరిశోధితం]

'ఉసామహ్ బిన్ 'జైద్ (ర) కథనం: ప్రవక్త (స) ఖుర్ఆన్ మజీద్‌లోని ఈ ఆయతు, "వారిలో తమ్ము తాము అన్యాయం చేసుకున్న వారుఉన్నారు. వారిలో కొందరు మధ్యే మార్యాన్ని అవలంబించిన వారూ ఉన్నారు, వారిలో కొందరు సత్కార్యాల కోసం పరుగెత్తేవారూ ఉన్నారు" (ఫాతిర్, **35:32**) గురించి ప్రస్తావిస్తూ వీరందరూ స్వర్గవాసులు,' అని అన్నారు. "[72] (బైహఖీ)

## ٦- بابُ مَا يَقُوْلُ عِنْدَ الصَّبَاحِ وَالْمَسَاءِ وَالْمَنَامِ

## 6. ఉదయం, సాయంత్రం, పడుకునేటప్పుడు పఠించే దు'ఆలు

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٣٨١ - [ ١ ] ( صحيح ) (٧٣٦/٢)

عَنْ عَبْدِ اللهِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا أَمْسَى قَالَ: "أَمْسَيْنَا وَأَمْسَى الْمُلْكُ لِلّٰهِ وَالْحَمْدُ لِلّٰهِ وَلَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ. اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ مِنْ خَيْرِهَذِهِ اللَّيْلَةِ وَخَيْرِمَا فِيْهَا وَأَعُوْذُ بِكَ مِنْ شَرِّهَا وَشَرِّمَا فِيْهَا. اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْكَسَلِ وَالْهَرَمِ وَسُوْءِ الْكِبَرِوَفِتْنَةِ الدُّنْيَا وَعَذَابِ الْقَبْرِ". وَإِذَا أَصْبَحَ قَالَ أَيْضًا: "أَصْبَحْنَا وَأَصْبَحَ الْمُلْكُ لِلّٰهِ". وَفِيْ رِوَايَةٍ: "رَبِّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ عَذَابٍ فِيْ النَّارِ وَعَذَابٍ فِيْ الْقَبْرِ". رَوَاهُ مُسْلِمٌ.

2381. (1) [2/736-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆను సాయంత్రం వేళ పఠించేవారు,

"అమ్‌సయ్‌నా, వ అమ్‌సల్ ముల్‌కు, లిల్లాహి, వల్ 'హమ్దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వ'హ్‌దహు, లా షరీక లహు, లహుల్ ముల్‌కు, వలహుల్ హమ్‌దు, వహువ అలా కుల్లి షయ్‌ఇన్ ఖదీర్. అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ 'ఖైరి హా'జి'హిల్ లైలతి, వ 'ఖైరి మాఫీహా, వ అ'ఊజు'బిక, మిన్‌షర్రిహా, వ షర్రి మాఫీహా. అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మినల్ కసలి, వల్‌హరమి వ సూయిల్‌కిబ్‌రి, వ ఫిత్ నతి ద్దునియా, వ అజాబిల్ 'ఖబ్‌రి." - 'మేము సాయంత్రం చేసాము. ఇంకా అల్లాహ్ సామ్రాజ్యాధికారం కూడా సాయంత్రం చేసింది. స్తోత్రాలన్నీ అల్లాహ్‌కే చెందుతాయి. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదేవుడు లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు సహవర్తులు ఎవరూ లేరు. ఆయన కొరకే సామ్రాజ్యం, ఆయన కొరకే స్తోత్రం . ఇంకా ఆయన ప్రతి విషయంపై శక్తిగలవాడు. ఓ అల్లాహ్, ఈ రాత్రి మేలు, ఈ రాత్రిలో ఉన్నవాటి మేలును నిన్ను అర్థిస్తున్నాను. ఇంకా ఈ రాత్రి చెడునుండి, ఇంకా ఈరాత్రిలో ఉన్న వాటి చెడునుండి నీ శరణు కోరుతున్నాను, ఓ అల్లాహ్, సోమరితనం నుండి ముసలితనం మరియు ముసలితనం అవమానం నుండి, ఇహపరాల కల్లోలాల నుండి, సమాధి శిక్షనుండి నీ శరణు కోరుతున్నాను.'

అదేవిధంగా ఉదయం, "అ'స్ బ'హనా వ అ'స్ బ'హల్ ముల్కు లిల్లాహి." - 'మేము ఉదయం చూసాము, ఇంకా అల్లాహ్ సామ్రాజ్యం కూడా ఉదయం చూసింది,' అని ప్రారంభించేవారు.

మరో ఉల్లేఖనలో, "రబ్బి ఇన్నీ అ'ఊజు'బిక మిన్ అజా'బిన్ ఫిన్నార్, వ అజా'బిన్ ఫిల్ ఖబర్." - 'ఓ నా ప్రభూ, నరక శిక్ష నుండి, సమాధి శిక్ష నుండి నేను నీ శరణు కోరుతున్నాను.' అని చదివేవారని ఉంది. (ముస్లిమ్)

٢٣٨٢ - [ ٢ ] ( صحيح ) (٧٣٦/٢)

وَعَنْ حُذَيْفَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم: إِذَا أَخَذَ مَضْجَعَهُ مِنَ اللَّيْلِ وَضَعَ يَدَهُ تَحْتَ خَدِّهِ ثُمَّ يَقُوْلُ: "اَللّٰهُمَّ بِاسْمِكَ

---

72) వివరణ-2380: ఇది సూరహ్ ఫాతిర్‌లోని 32వ ఆయతు. "ఆ తరువాత మేము ఈ గ్రంథానికి, మా దాసులలో నుండి మేము ఎన్ను కున్నవారిని వారసులుగా చేసాము. వారిలో కొందరు తమకు తాము అన్యాయం చేసుకున్నవారున్నారు. మరికొందరు మధ్యేమార్గాన్ని అనుసరించారు. మరికొందరు అల్లాహ్ అనుగ్రహంతో సత్కార్యాల్లో పోటీపడేవారూ ఉన్నారు. ఇదే ఆ గొప్ప అనుగ్రహం. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "మూడు రకాల ప్రజలు స్వర్గవాసులు. అయితే వీరి తరగ తుల్లో వ్యత్యాసం ఉంది. (1)సత్కార్యాల్లో నిమగ్న మై ఉండే వారు ఎటువంటి ఆటంకం లేకుండా స్వర్గంలో ప్రవేశిస్తారు. (2) మధ్యస్థంగా ఉండేవారిని సులభంగా విచారించడం జరుగుతుంది. (3) తమకు తాము అన్యాయం చేసుకున్న వారిని తీర్పు మైదానంలో ఆపి ఉంచడం జరుగుతుంది. ఆ తరువాత దైవకారుణ్యం ద్వారా స్వర్గంలోనికి పంపడం జరుగుతుంది. దీన్ని గురించి వివరంగా ఇబ్నె కసీర్‌లో ఉంది.